క్లుప్తంగా

హరిహర కాలనీలో వనమహోత్సవం



కామారెడ్డి అర్బన్ : తొలి ఏకాదశి సందర్భంగా బుధవారం కామారెడ్డి పట్టణంలోని హరిహర కాలనీ వాసులు (జీవీఎస్ కళాశాల వెనుక) భక్తాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో 101 వివిధ రకాల మొక్కలు నాటి వనమహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ, ఆలయ కమిటీ ప్రతినిధులు చెన్నరాజు, బద్రి అనిల్‌యాదవ్, ధర్మపురి, శ్రీనివాస్ జోషి, శ్రీనివాస్‌యాదవ్, మధుసూదన్‌రావు తదితరులున్నారు.

మాజీ ఎంపీటీసీకి సన్మానం



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని ఎర్రాపహాడ్ గ్రామంలో బుధవారం మాజీ ఎంపీటీసీ ఏనుగు జలందర్‌రెడ్డిని గ్రామస్తులు సన్మానించారు. బీఎంసీ చైర్మన్ బద్దం నరసింహారెడ్డి మాట్లాడుతూ జలందర్‌రెడ్డి ఐదేళ్లుగా ఎంపీటీసీ గ్రామానికి సేవలు చేశారన్నారు. కార్యక్రమంలో బాలురెడ్డి, తిరుపతిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, రవీందర్‌రెడ్డి, పోతిరెడ్డి తదితరులున్నారు.

కాసుల బాల్‌రాజ్‌కు..



బాన్సువాడ : రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కాసుల బాల్‌రాజ్‌కు బుధవారం పలువురు నేతలు, కుల సంఘాల నేతలు కలిసి సన్మానించారు. బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్, వర్ని, కోటగిరి, రుద్రూర్, పొతంగల్ మండలాలకు చెందిన కాంగ్రెస్ నేతలు, టీఎన్‌జీవో యూనియన్ ఉద్యోగులు, సామాజిక ఆశయ సాధన సభ్యులు తదితరులు వచ్చిన కాసుల బాల్‌రాజ్‌ను సన్మానించారు.

తిప్పాపూర్ వాసులకు..



భిక్కనూరు : మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో బీజేపీలో పదవులు పొందిన వారిని కార్యకర్తలు బుధవారం సన్మానించారు. గ్రామానికి చెందిన ముగ్గురు బీజేపీ నేతలకు జిల్లా కార్యవర్గంలో చోటు లభించింది. బీజేపీ జిల్లా కోశాధికారిగా నియమితులై గ్రామానికి చెందిన బోరెడ్డి బస్వారెడ్డిని బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా పైడి రాజశేఖర్‌రెడ్డిని మండల ప్రధానకార్యదర్శిగా ఏటిటి గణేష్‌రెడ్డిలను బీజేపీ కార్యకర్తలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేతలు మల్లేశ్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, సాయిలు, రాములు, రమేశ్, నర్సింలు తదితరులు ఉన్నారు.

'అధిష్టానం నిర్ణయాన్ని ధిక్కరిస్తే ఊరుకోం'



బాన్సువాడ : కాంగ్రెస్ పార్టీ అధిష్టాన నిర్ణయాన్ని ధిక్కరిస్తే ఊరుకోమని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. బుధవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ ఇంట్లో వారు మాట్లాడారు. బాన్సువాడలో కాంగ్రెస్ అధిష్టానం కాసుల బాల్‌రాజ్‌ను కాకుండా ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డికి టికెట్ ఇస్తే ఆయన కోసం కృషి చేసిన విషయం మర్చిపోయారన్నారు. 15 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేసిన కాసుల బాల్‌రాజ్‌పై ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే పోచారం ఇంటికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానిస్తే ఆయన పైనే విమర్శలు చేస్తున్నారన్నారు. మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఖలేక్, పీసీసీ డెలిగేట్ కూనిపూర్ రాజిరెడ్డి, నాయకులు నార్ల సురేష్ గుప్త తదితరులున్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

నిజాంసాగర్(జుక్కల్) : నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండల కేంద్రాల్లో పంట రుణాల మాఫీ సంబురాలకు గురువారం మధ్యాహ్నం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు హాజరువుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, రవీందర్‌రెడ్డి తెలిపారు. మహమ్మద్ నగర్ రైతు వేదికతో పాటు అచ్చంపేట రైతు వేదికలో సీఎం రేవంత్‌రెడ్డితో రైతుల ముఖాముఖి కార్యక్రమం, సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తామన్నారు.



తాడ్వాయిలోని వెంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



నెమ్లి సాయి ఆలయంలో..



బైరాపూర్ విఠలేశ్వర మందిరంలో..

ఘనంగా తొలిఏకాదశి

- భక్తితో కిటకిటలాడిన ఆలయాలు
- పొరుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు



ఎల్లారెడ్డిలో..



బైరాపూర్ రుక్మిణీ విఠలేశ్వర మందిరంలో భక్తుల క్యూ

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బుధవారం తొలిఏకాదశి పండుగను ఘనంగా జరుపుకున్నారు. చిన్నపెద్ద తేడా లేకుండా అందరు గ్రామాల్లో ఉన్న దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. తాడ్వాయిలోని వెంకటేశ్వరాలయంలో వెంకటేశ్వరుడి విగ్రహాన్ని పెద్ద పూదీన దండతో అలంకరించారు.

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని నెమ్లిలో షిర్డీసాయి ఆలయంలో మంగళవారం తొలి ఏకాదశి సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పూజలు చేశారు.

బాన్సువాడ : తొలిఏకాదశి పురస్కరించుకుని బుధవారం బాన్సువాడ, బీర్కూర్ మండలాల్లో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బాన్సువాడ పట్టణంలోని శాంతినగర్ విఠలేశ్వర ఆలయంలో తెల్లవారు జామునా నుంచే భక్తుల తాకిడి మొదలైంది. బీర్కూర్ మండలం బైరాపూర్ రుక్మిణి విఠలేశ్వర ఆలయంలో పొరుగు రాష్ట్రాల నుంచి సైతం భక్తులు తరలివచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డిలు విఠలేశ్వరుడికి పూజలు చేశారు. ఆలయ కమిటీ ధర్మకర్త ద్రోణవల్లి సతీష్ ఏర్పాట్లు నిర్వహించారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డిలో తొలి ఏకాదశి వేడుకలను బుధవారం ఘణంగా నిర్వహించారు. పట్టణంలోని రుక్మిణి పాండురంగ ఆలయంలో తొలి ఏకాదశిని పురస్కరించుకుని స్వామి వారికి ఉదయం పంచామృతాభిషేకాలు పూజలు,చేశారు. ఆలయ ధర్మకర్త వంగపల్లి నాగభూషణం, భక్తులు ఉన్నారు.

మద్నూర్(జుక్కల్) : మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం తొలి ఏకాదశి పండగను ఘనంగా నిర్వహించారు. ఈ ప్రాంతంలో మహారాష్ట్రలోని పండరిపూర్ విఠలేశ్వరుడి భక్తులు, వార్కారీలు అధికంగా ఉండడంతో ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో భజనలు, కీర్తనలు చేశారు.

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి పెద్ద చెరువు రోడ్డులో లిటిల్ స్కాలర్స్ స్కూల్ వద్ద కొత్తగా నిర్మిస్తున్న వైద్యనాథేశ్వరస్వామి ఆలయం వద్ద తొలి ఏకాదశి సందర్భంగా బుధవారం వేద పండితులు గంగవరం ఆంజనేయ వర్మ విశేష పూజలు నిర్వహించారు. బాలకిషన్, పాత ధర్మరాజు, రవీందర్‌రెడ్డి, యాద అనిల్‌కుమార్, సిద్దాగౌడ్ పాల్గొన్నారు.

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంతో పాటు ధర్మారావ్‌పేట్, కుప్రియాల్, మర్కల్ తదితర గ్రామాల్లోగ్రామాల్లోని ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ట్రాక్టర్ రాజయ్య, కోశాధికారి పాయిని నడ్పి గంగయ్య, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల నర్సారెడ్డి, వేదబ్రాహ్మణుడు సంతోష్‌కృష్ణ శర్మ తదితరులున్నారు.



మద్నూర్ విఠలేశ్వర ఆలయంలో..

పట్టణంలోని గీత మందిరంలో..

కామారెడ్డి అర్బన్ : తొలి ఏకాదశి సందర్భంగా స్థానిక సిరిసిల్లరోలోని శ్రీకృష్ణ గీత మందిరంలో ద్వాచత్వారింశ అర్ధ చాతుర్మాస్య మహావ్రతం బుధవారం ప్రారంభమైంది. మూల విరాట్టు పూజలు, నవగ్రహ కలశస్థాపనలను అర్చకులు శ్రీనివాసశర్మ ఓం కాషాయ జెండావిష్కరణ చేశారు.



కామారెడ్డి వైద్య నాథేశ్వరస్వామి ఆలయంలో..



పట్టణంలోని శ్రీకృష్ణ గీత భవనంలో..

అభివృద్ధి పనుల పరిశీలన





భిక్కనూరులో ఇంకుడు గుంతను పరిశీలిస్తున్న కేంద్ర బృందం, దోమకొండలో..

భిక్కనూరు : మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో పలు అభివృద్ధి పనులను బుధవారం కేంద్ర నోడల్ బృందం పరిశీలించింది. కేంద్రానికి చెందిన బృందం ప్రతినిధులు కరుణాకరన్ శ్రీకృష్ణన్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణం, నర్సరీ, ఎన్ఆర్ఈజీఎస్ పనులను బృందం సభ్యులు పరిశీలించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా జీపీలకు మంజూరు చేస్తున్న నిధులతో ఎలాంటి అభివృద్ధి పనులు చేస్తున్నారని స్థానిక అధికారులను అడిగారు. ఆ నిధులతో చేపట్టే పనుల వివరాలను స్థాని క అధికారులు బృందం సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ ఉపాధి హామీ పథకం ఏపీవో రాధిక గ్రామ సచివాలయ కార్యనిర్వహణ అధికారి లక్ష్మి, అధికారులు ఉన్నారు.

దోమకొండలో..

దోమకొండ : ఉపాధిహామీ కింద చేపట్టిన పనులను కేంద్ర బృందం సభ్యులు బుధవారం దోమకొండ మండలంలో పరిశీలించారు. దోమకొండతో పాటు అంచనూరు, సీతారాంపూర్ తదితర గ్రామాల్లో కేంద్ర జలశక్తి అభియాన్ టీం సభ్యులు పనులను తనిఖీ చేశారు. ఆయా గ్రామాల్లో చేపట్టిన పాంపండ్స్, ఫిష్‌పాండ్స్‌తో పాటు భూగర్భజలాల పెంపు కోసం తీసుకున్న ఇంకుడు గుంతలు, వ్యవసాయ బావులు వద్ద కుంటలను పరిశీలించారు. స్థానిక ఈజీఎస్ ఏపీవో రజనీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర జలశక్తి అభియాన్ టీం సభ్యులు కరుణాకరన్, అత్తర్ శ్రీకృష్ణ పవర్‌తో పాటు ఈజీఎస్ ఏపీడీ వామనరావ్, రాంనారాయణ, ఎంపీడీవో రమేష్, ఎంపీవో తిరుపతిరెడ్డి, డీఆర్‌పీ హరికృష్ణ తదితరులున్నారు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులు, ఉద్యోగులు, నాయకులను సన్మానిస్తున్న గంగపుత్రం సంఘం ప్రతినిధులు

కామారెడ్డి అర్బన్ : గంగపుత్ర విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నత విద్యావంతులు కావాలని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. గంగపుత్ర ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం బుధవారం స్థానిక సీనియర్ సిటిజన్ భవనంలో అధ్యక్షుడు పాక వెంకటి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు హాజరై మాట్లాడారు. జిల్లాలోని పదో తరగతి, ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో పాటు వివిధ శాఖల్లో ప్రమోషన్లు పొందిన గంగపుత్ర ఉద్యోగులు, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు గాదం సత్యనారాయణ, అయ్యప్ప సేవా సమితి ప్రధాన కార్యదర్శి గొనే శ్రీనివాస్‌లను సన్మానించి జ్ఞాపికల తో అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాక వెంకటి, గౌరవ అధ్యక్షుడు ఎం.రాజన్న, ప్రధాన కార్యదర్శి కేపీ అనిల్‌కుమార్, ప్రతినిధులు కే.రాము, పోచ య్య, గంగా కిషన్, గిర్మబోయి, పండ్ల రాజు, రవిప్రసాద్, మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం



కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

నిజాంసాగర్(జుక్కల్) : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హస్తం జెండా ఎగురవేస్తూ, కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతామని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. బుధవారం జుక్కల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జుక్కల్ సొసైటీ చైర్మన్ శివానంద్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలతో పాటు, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామన్నారు. జీపీల్లో మండల, జిల్లా పరిషత్‌లలో హస్తం జెండా ఎగుర వేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు గ్రామాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కౌలాస్ మాజీ సర్పంచ్ హన్మాండ్లు యాదవ్ నాయకులు బాలాజీపటేల్, శంకర్, రాజు, తుకారాం తదితరులు ఉన్నారు.

బీసీ కమిషన్ రిపోర్ట్‌ను సుప్రీంకోర్టుకు పంపాలి



భిక్కనూరు : ముదిరాజ్‌ల గ్రూపు మార్పే విషయమై ప్రభుత్వం వద్ద ఉన్న బీసీ కమిషన్ రిపోర్టును వెంటనే సుప్రీంకోర్టులో పంపాలని జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గజ్జల బిక్షపతి పేర్కొన్నారు. బుధవారం ముదిరాజ్ సమస్యలపై కరపత్రాలను ముదిరాజ్ సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల శ్రేయస్సు కోసం రూ. 1000 కోట్ల నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నంద రమేశ్ మాట్లాడుతూ ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. మండల ముదిరాజ్ సంఘం నాయకులు బండి రాములు, రాజంపేట సత్యనారాయణ, ఉప్పరి రాములు, బత్తుల లక్ష్మీ నర్సింలు, కరుణాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అవయవదానం చేసిన కుటుంబానికి చేయూత



భిక్కనూరు : మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన మట్టే ప్రవీణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ కాగా ఆయన అవయవాలను కుటుంబసభ్యులు దానం చేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబం పేదరికంలో ఉండగా ఇప్పటివరకు పలువురు ఆ కుటుంబానికి ఆర్థికసాయం చేసి అండగా నిలుస్తున్నారు. ఇందులో భాగంగా గ్రామంలో ఉన్నత పాఠశాలలో 2002–2003 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు ముందుకొచ్చి తమ వంతుగా రూ. 30,116 మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. గ్రామానికి చెందిన పలువురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఏర్పాటు చేసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ అనే సంస్థ ద్వారా రూ. 20 వేలు అందజేశారు.

15లోపు రుణమాఫీ చేస్తాం



దోమకొండ : ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రూ. లక్ష రుణమాఫీని ఈనెల 18వ తేదీ నుంచి వారి ఖాతాల్లో జమ చేస్తామని తాజా మాజీ జెడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. గురువారం రోజు నుండి రైతులు తమ ఖాతాలను బ్యాంకులకు వెళ్లి చెక్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు అనంతరెడ్డి, టౌన్ అధ్యక్షుడు సీతారాం మధు, డీసీసీ జనరల్ సెక్రెటరీ తాటిపల్లి శ్రీకాంత్ తదితరులున్నారు.

ఆధ్యాత్మికం

21న శబరిమాత పాదుకా పూజ



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమంలో ఈనెల 21వ తేదీన ఆదివారం శబరిమాత పాదుకా పూజ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురు పౌర్ణమి సందర్భంగా ఉదయం గోపూజ, నిత్యపూజార్చన, మహాభిషేకం ఉంటాయని, మధ్యాహ్నం 12గంటలకు పాదుక పూజ ఉంటుందన్నారు. అన్నదానం ఏర్పాటు చేస్తామన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం



దుర్కిలో పీర్లను ఊరేగిస్తున్న భక్తులు



నర్వలో..



జుక్కల్ మండలం డోన్‌గావ్‌లో..



పెద్దకొడప్‌గల్‌లో..



రాజంపేటలో..



మల్కాపూర్‌లో..



భిక్కనూరులో..

జిల్లావ్యాప్తంగా మొహర్రంను బుధవారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పీర్లను ఊరేగించారు. అసయ్‌దులా, ఆటపాటలతో ఆడుతూ, పాడుతూ వేషధారణతో ఆకట్టుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



మద్నూర్‌లో..



లింగంపేటలో..



దోమకొండలో..



హన్మాజీపేట్‌లో..

సంక్షిప్తం

ప్రమాద బీమా చెక్కుల అందచేత

భిక్కనూరు : మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన మృతుల కుటుంబాలకు మంజూరైన బీమా సొమ్మును చెక్కుల రూపంలో అందజేశారు. గ్రామానికి చెందిన లింగారెడ్డి, గంగరాజు స్థానిక సొసైటీలో సభ్యులుగా ఉన్నారు. ఇటీవల పలు కారణాలతో వారు మృతి చెందారు. జనతా ఇన్సూరెన్స్ ద్వారా రూ. లక్ష చొప్పున మంజూరయ్యాయి. వాటిని మృతుల కుటుంబ సభ్యులకు సొసైటీ అధ్యక్షులు భూమిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యనిర్వహణ అధికారి శంకర్ సొసైటీ పాలకవర్గ సభ్యులు పలువురు రైతులు పాల్గొన్నారు.

108లో ప్రసవం

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంంలోని కన్‌కల్ గ్రామం నుంచి గర్భిణిని 108లో కామారెడ్డికి తరలిస్తుండగా అందులోనే ప్రసవించినట్లు సిబ్బంది పేర్కొన్నారు. మండలంలోని కన్‌కల్ గ్రామానికి చిన్నగారి సుమలత అనే గర్భిణికి బుధవారం పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు ఫోన్‌చేయగా వారు వెంటనే స్పందించి కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అయితే పురిటి నొప్పులు అధికమవడంతో 108లోనే సిబ్బంది ప్రసవం చేశారు. ఆడబిడ్డ జన్మించంగా వారిరువురిని కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించారు. సిబ్బంది ప్రభాకర్, ప్రశాంత్‌కు బాలింత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

రాజంపేటలో..

రాజంపేట : మండలకేంద్రంలోని రాజంపేట రైతు వేదికలో పంట రుణ మాఫీ, వీడియో కాన్ఫరెన్స్ యూనిట్‌ను, సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించబోయే వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి రైతులు హాజరు కావాలని మండల ఏవో సుప్రజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు మధ్యాహ్నం 3 గంటలకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు.

క్యాన్సర్‌తో ఉపాధ్యాయుడి మృతి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): క్యాన్సర్‌తో చికిత్స పొందుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు డాక్టర్ శక్తిరాజ్ బుధవారం మృతి చెందినట్లు ప్రిన్సిపల్ సాయిబాబా ఒక ప్రకటనలో తెలిపారు. బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న డాక్టర్ శక్తిరాజ్ ఏడాదికాలంగా చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందినట్లు ఆయన తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారన్నారు.

అధ్వానంగా అంగన్‌వాడీ కేంద్రం పరిసరాలు



బీబీపేట : మండల కేంద్రంలోని 6వ వార్డులో మురికి కాలువలోని నీరు పూర్తిగా డ్రైయినేజీ లేకపోవడంతో రోడ్డుపై ప్రవహిస్తూ దుర్వాసన వస్తోంది. అక్కడే ఉన్నటువంటి అంగన్‌వాడీ కేంద్రంతో పాటు, టీఎస్ఎస్ఆర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు సైతం ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. 5వ వార్డు నుండి వచ్చే మురికి నీటికి సరిగ్గా డ్రైయినేజీ నిర్మాణం లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రం ముందు మురికినీరు నిల్వ ఉండి చిన్నారులకు ఇబ్బందికరంగా మారింది. టీఎస్ఎస్ఆర్ పాఠశాలలో మధ్యాహ్న భోజన సిబ్బంది వాడే మురికి నీరు కూడా ఇందులో చేరి చెరువును తలపిస్తుంది.